TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.
1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు
అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును
సంప్రదించాల్సిన నంబర్లు
9441558369, 9182328292, 9912758107

సంపుటి: 15 సంచిక:142 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ శనివారం 12-07-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

## యూనివర్సిటీల్లో పెత్తనానికి
# కేంద్రం యత్నం



రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
బెదరింపులకు పాల్పడ్డ
రామచంద్రరావుకు బిజెపి పదవి
దళితులు, ఆదివాసీలను
అణగదొక్కేవారికి పదవులు
ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

2లో

న్యూఢిల్లీ,(తెలంగాణవాణి)

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ



## హెచ్‌సీఏ అవకతవకలపై
# లోతైన విచారణ

### నిందితుల కస్టడీకి సిఐడి పిటిషన్

హైదరాబాద్,(తెలంగాణవాణి)

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలపై సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు 14 రోజుల రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిందితులను మరింతగా విచారించాల్సిన అవసరం ఉందంటూ, తెలంగాణ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ) మల్కాజ్‌గిరి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేసింది. సీఐడీ తమ పిటిషన్‌లో నిందితులను 10 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోరింది. ఈ కస్టడీ పిటిషన్‌పై నేడు మల్కాజ్‌గిరి కోర్టు విచారణ జరిపనుంది. విచారణ అనంతరం కోర్టు తుది తీర్పు వెల్లడించనుంది. హెచ్‌సీఏ వ్యవహారాలపై విచారణ చేస్తున్న సీఐడీ, అసోసియేషన్ పేరుతో భారీగా అక్రమాలు చోటు-చేసుకున్నట్టు- గుర్తించింది. హెచ్‌సీఏకి వచ్చిన నిధుల దుర్వినియోగం, క్లబ్బులకు జరిగిన నిధుల కేటాయింపు, ఖర్చుల తీరును తేల్చే క్రమంలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ఈ అవకతవకలకు కీలక సూత్రధారిగా వ్యవహరించినట్టు- అధికారులు భావిస్తున్నారు. బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంచైజీల నుంచి గత రెండు సంవత్సరాలలో హెచ్‌సీఏకి దాదాపు రూ. 300 కోట్లు- వచ్చినట్టు సమాచారం. ఈ మొత్తంలో ఎన్నికలు, క్లబ్‌లకు నిధుల మంజూరు, ప్రాజెక్టుల కేటాయింపులపై అనేక ప్రశ్నలు నిలుస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత కోసం సీఐడీ నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలని కోరుతోంది. ఈ కేసు నేపథ్యంలో హెచ్‌సీఏలో ఉన్న లోపాలను సమూలంగా పరిష్కరిం చాలని, ఆటతో నడిచే వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఐ ఈఆలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఐఈఆ కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలు ఇవ్వాలని లేఖలో సీఐడీని ఈడీ కోరింది. సీఐడీ నుంచి వివరాలు రాగానే కేసు ఈడీ నమోదు చేయనుంది.

## బిసి రిజర్వషన్లతో
# నీకేం సంబంధం

### నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
### కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



హైదరాబాద్,(తెలంగాణవాణి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

## ప్రశాంతవాతావరణంలో
# బోనాలు

### ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
### 13న సిఎం రేంవత్ రెడ్డి ప్రత్యేక పూజలు



2లో

## హామీని నిలబెట్టుకున్న నేత
# రేవంత్ రెడ్డి

### 42శాతం బిసి రిజర్వేషన్లతో సామాజనిక న్యాయం
### దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది
### రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ప్రశంసలు



ఖమ్మం,(తెలంగాణవాణి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచాడని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని, సామాజికంగా గొప్ప మార్పునకు నాంది అని అభివర్ణించారు. అలాగే, ఇవ్వాళ నాకు చాలా గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రజలందరికీ గర్వపడే రోజులు ఇవని రేణుక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం సాధ్యమవుతోందని తెలిపారు. ఎవరెవరో మాటలు చెప్పారు కానీ.. చేసి చూపించింది మాత్రం సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఆమె స్పష్టం చేశారు. గురువారం జరిగిన కేబినెట్ తీసుకున్న 42శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయం వల్ల వారికి రాజకీయాల్లోనే కాదు.. ఉద్యోగాల్లోనూ మెరుగైన అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఒక్క సంతకంతో మహిళల జీవితాలను మార్చారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో భర్తలు కూడా గౌరవం చూపించారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హయంలో బీసీలకు చరిత్ర సృష్టించే నిర్ణయం తీసుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. నాకు దేశవ్యాప్తంగా మెసేజ్‌లు వస్తున్నాయి. ప్రజలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. న్యాయం చేయగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రేణుకా చౌదరి అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీపై ఆమె విమర్శలు గుప్పించారు. వాళ్లు పూటకోసారి పార్టీ పేరు మారుస్తుంటారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి.. ఎందుకంటే వాళ్లు అలాగే ఉన్నప్పుడు మేము అధికారంలో ఉంటాం. బీఆర్ఎస్‌లో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్సీ కవిత గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని వ్యాఖ్యానించారు. ఇన్ని సంవత్సరాలు నాయకులు చెప్పినవి సొల్లు కబుర్లే.. కానీ ఇప్పుడు రాష్ట్రానికి అసలైన సీఎం లభించడమే గొప్ప విషయం. రేవంత్ రెడ్డి చేసిన నిర్ణయం దేశానికి మార్గం చూపుతుంది. చేతి గుర్తు అన్నది దేశాన్ని ముందుకు నడిపే సత్తా ఉన్న చిహ్నం అని అన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

### రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి



హైదరాబాద్,(తెలంగాణవాణి)

బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకు నిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందు కెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

## 100 కోట్ల భూమి కబ్జాకు
# కుట్ర

### మా సంఘం జోలికొస్తే తాటతీస్తాం
### కేయూ బీఆర్ఎస్వీ హెచ్చరిక
### 19న యూనివర్సిటీ బందుకు పిలుపు
### యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఖబర్దార్
### బీఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్

2లో



# ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం



### పార్టీకి రాజీనామాను
### ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

హైదరాబాద్,(తెలంగాణవాణి)

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా

## కల్తీకల్లు బాధితుల్లో
# కిడ్నీ పేషెంట్లు

### కిడ్నీలు పనిచేయని వారు 9మంది
### హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

హైదరాబాద్,(తెలంగాణవాణి)

కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు. మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు- వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు- వైద్యులు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు.

## యూనివర్సిటీల్లో పెత్తనానికి

# కేంద్రం యత్నం



**రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం**

**బెదరింపులకు పాల్పడ్డ**

**రామచంద్రరావుకు బిజెపి పదవి**

**దళితులు, ఆదివాసీలను**

**అణగదొక్కేవారికి పదవులు**

**ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

న్యూఢిల్లీ,జూలై11(తెలంగాణవాణి)

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.



## 100 కోట్ల భూమి కబ్జాకు

# కుట్ర

**మా సంఘం జోలికొస్తే తాటతీస్తాం**

**కేయూ బీఆర్ఎస్వీ హెచ్చరిక**

**19న యూనివర్సిటీ బందుకు పిలుపు**

**యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఖబర్దార్**

**బీఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్**

తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,(తెలంగాణవాణి) :

కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ నందు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పత్రికా సమావేశాన్ని శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, ఇంచార్జ్ జెట్టి రాజేందర్ మాట్లాడుతూ గత 20 రోజులుగా కాకతీయ యూనివర్సిటీలో ఉద్రిక్తత వాతావరణం నెలకొందని, యూనివర్సిటీ భూముల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కేయూ భూములను కేటాయిస్తూ పాలకమండలి,వీసీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీలోని అన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేపడుతున్నాయని వివరించారు. కే యూ భవిష్యత్తు అవసరాలకు భూములు ఉండాలని, యూనివర్సిటీలో చదువుకునే 90 శాతం విద్యార్థులు ఎస్సీ ఎస్టీ, బీసీ ,మైనార్టీ విద్యార్థులే అని, రానున్న 20 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త కోర్సులు కొత్త ఇన్నోవేషన్, ఈక్వేషన్స్ సెంటర్స్ ను నెలకొల్పడానికి భూ అవసరాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఒకటి, రెండు విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని... వారి చేత తప్పుడు ప్రకటన చేపిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో 100 కోట్ల భూమి కబ్జా కు చేసే కుట్ర జరుగుతుందని, కొంతమంది విద్యార్థి సంఘ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే అటువైపు ఉంటున్నారన్న విషయం విద్యార్థులకు అందరికీ తెలుసన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రభుత్వ భూముల్లోనే నిర్మించాలని ప్రభుత్వ నిబంధనలో ఉన్నప్పటికీ యూనివర్సిటీ వీసీ అతి ఉత్సాహం చూపెడుతూ కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. నాలుగు హాస్టల్స్, ఒక కాలేజీ నిర్మాణానికి నిధులు ఉన్నప్పటికీ వీసీ కమిషన్ల కోసం ఆశ పడుతున్నారని ఆరోపించారు. యూనివర్సిటీ చుట్టుపక్కల వందలాది ఎకరాలు కబ్జాకు గురవుతుంటే పాలకమండలి ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రహరి గోడ నిర్మాణానికి 22 కోట్ల నిధులు ఉన్నప్పటికీ ఎందుకు నిర్మాణం చేపట్టడం లేదని ప్రశ్నించారు. విజిలెన్స్ సర్వే బయట పెట్టాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేయూ వీసీ ని తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. సీఆర్పీఎఫ్ క్యాంపు భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఆ ప్రాంతంలోనే విద్యార్థులకు అవసరమయ్యే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్వి నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు , వీసీ , పాలకమండలి తన నిర్ణయం మార్చుకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ గంద్రకోట రాకేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, కంది కొండ తిరుపతి, కమలేష్, యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్, రాచూరి రాజేష్, మసూద్, హరి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వ రక్షణకే బిజెపిలో చేరా

**పదవి ఆశించి రాజీనానామా చేయలేదు**

**చివరి శ్వాస వరకు**

**హిందుత్వ కోసం పోరాడుతా**

**ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ**



హైదరాబాద్,జులై 11(తెలంగాణవాణి)

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు.సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

## మోహన్ భగవత్ 75 ఏళ్ల రిటైర్మెంట్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జులై 11(తెలంగాణవాణి)

రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

-----

## వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపులు

**క్రిమినల్ కేసులు నమోదు: కలెక్టర్ వెల్లడి**

కాకినాడ,జులై 11(తెలంగాణవాణి)

రంగరాయ వైద్య కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపుల కేసులో తోణ చర్యలకు దిగారు. బాధ్యులైన ఉద్యోగుల సస్పెన్షన్..వేటుపడింది. వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేశారు. రంగరాయ విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఓ విద్యార్థిని నుంచి మెయిల్ వచ్చింది. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఉన్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. వాట్సప్‌లో అసభ్య మెసేజ్‌లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించాం. కొంతమంది విద్యార్థులతో మాట్లాడి నప్పుడు కల్యాణ్ చక్రవర్తితో పాటు- జిమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పేర్లు కూడా వచ్చాయి. వారిపైనా చర్యలు తీసుకున్నాం. వారిని సస్పెండ్ చేసిన అనంతరం విచారణ చేపట్టాం. కళాశాలలో గతంలో ఇలాంటివి జరిగాయా? అనే కోణంలో విచారించాం. వేధింపులపై మెయిల్ పంపిన విద్యార్థినిని అభినందిస్తున్నాంఅని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై శుక్రవారం ఉదయం నుంచి మూడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్‌టౌన్ పీఎస్‌లో 2, టూటౌన్‌లో ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు- తెలిపారు.



## ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

**భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా**

**లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ**

**ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్**

చెన్నై,జులై 11(తెలంగాణవాణి)

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు- చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకెఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## ప్రశాంతవాతావరణంలో బోనాలు

**ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష**

**13న సిఎం రేంవత్ రెడ్డి ప్రత్యేక పూజలు**



హైదరాబాద్,జులై 11(తెలంగాణవాణి)

ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు-ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు- వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

EDITORIAL

# మానవ వనరుల వినియోగంలో వైఫల్యం



జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి. కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది.

జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృధా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ధ చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్దితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగించుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా

కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

## సిపిఐ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



మొగుళ్ళపల్లి జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఈనెల 13 14 న నిర్వహించే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని శుక్రవారం మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి నిమ్మల రాజయ్య మరియు ఏ ఐ టి యు సి జిల్లా సహాయ కార్యదర్శి గులాం నబి పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐదవ మహాసభను విజయవంత చేయాలని మొగుళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోని సిపిఐ శ్రేణులు హాజరై ఐదవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ పార్టీ దేశంలోనే ఎన్నో సంవత్సరాలుగా కార్మిక కర్షకుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని వారు అన్నారు ప్రభుత్వాలు ఏదున్న పేదల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటం చేసే పార్టీ సిపిఐ అని వారు అన్నారు కావున తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు అహర్నిశలు కష్టపడాలని సూచించారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 5వ మహాసభ జరుగుతుందని వారు సూచించారు. గ్రామాల వారీగా ఆయా గ్రామాల కార్యదర్శులు విజయవంతం చేష్టకు కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నిమ్మల ఓదెలు లకు సమ్మయ్య పోశయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

## మా భూములను ఎలా లాక్కుంటారు?

**- ఆదివాసుల హక్కులను కాలరాస్తున్నారటూ రైతుల ఆగ్రహం**

**- ఇది అధికారులు చేసే న్యాయమా?" అంటూ నిలదీసిన రైతులు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 11(తెలంగాణ వాణి):-

ఒసి విస్తరణ పేరుతో ఆదివాసి రైతుల భూములను అక్రమంగా సింగరేణికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం పావులు కదుపు తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పిసాలో గురువారం నిర్వహించిన గ్రామసభ పెద్ద చర్చనీయాంశంగా మారింది. అధికారులు వ్యవహరించిన తీరు ఆదివాసి హక్కులను ఉల్లంఘించడమే కాదు, పునరావాస చట్టాలను సైతం దుర్వినియోగం చేశారని స్థానిక ఆదివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభకు భూములు కోల్పోతున్న వాస్తవిక రైతులను పక్కన పెట్టి, మణుగూరు నుంచి కొంతమంది గిరిజనేతరులను తీసుకొచ్చి సంతకాలు సేకరించారని ఆరోపించారు. గ్రామసభలో పాల్గొన్న సింగరేణి అధికారులు, భూసేకరణ అధికారి సుమ ప్యాకేజీ వివరాలు వెల్లడించినప్పటికీ, అసలు బాధితుల అభిప్రాయాలను పూర్తిగా త్రోసిపుచ్చారు. గత సంవత్సరం నుంచే శాశ్వత ఉద్యోగం, మెరుగైన నష్టపరిహారం కోసం గళం వినిపిస్తున్న ఆదివాసి రైతులకు మరోసారి ద్రోహం జరిగిందని వాపోతున్నారు. ఈ వ్యవహారంపై ప్రశ్నించిన రైతులను పోలీసు అధికారులు బెదిరించడమే కాకుండా, గ్రామసభలోనూ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. చివరికి తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ, రైతుల అభిప్రాయాలను తీర్మానంలో ఎక్కించకుండా సభ ముగించేశారు. గ్రామసభ ముగిసిన అనంతరం ఎమ్మార్వో, ఎంపీడీవో, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్, సీఐలు రైతుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అక్కడినుంచి వెళ్లిపోయారు. దీనితో తిర్లాపురం గ్రామ ఆదివాసులు తీవ్రంగా స్పందించారు. "ఇది ఏమి గ్రామసభ? మా భూములను ఎలా లాక్కుంటారు? ఇది అధికారులు చేసే న్యాయమా?" అంటూ వారు నిలదీశారు.ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోతే, కోర్టులో న్యాయం కోసం పోరాడుతామని మీడియాకు వారు తెలియజేశారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ జూలై 11 తెలంగాణ వాణి

స్వయంభు శ్రీ పడగ రాయి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధానం ముక్త్యాల కెనాల కాల్వ ప్రక్కన హుజూర్ నగర్ నందు అత్యంత వైభవంగా ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ వారు దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు ఆలు పన్నదే ఎరగక భక్తులు ఆలయానికి పోటీ ఎత్తుతున్నారు భక్తులు దాతలుగా అనేక రూపాలుగా సహకారం అందిస్తున్నారు స్వామివారికి ఎదురుగా అమ్మవార్లు దర్శనమిస్తూ భక్తుల కోరికలునెరవేస్తున్నారు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించు కొనుటకు తరలివస్తున్నారు అన్నదానం దాత గుర్రం సందీప్ రెడ్డి గోవిందపురం వాస్తవ్యులు మాట్లాడుతూ కన్నుల పండగ ప్రతి శుక్రవారం స్వామివారికి నిత్యం పూజలు జరగటం ఎంతో ఆనందమని అన్నదానం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భక్తులు ప్రతి శుక్రవారం అదేవిధంగా ప్రతిరోజు ఉదయం పూజలో పాల్గొనలని స్వామి వారిని అమ్మవారు లను దర్శించి మీ కుటుంబంలో కలతను చింతలను దుష్టశక్తులు మాంత్రిక శక్తులు నుంచి విడుదల పొందాలని అదేవిధంగా భక్తులు ఆలయ అభివృద్ధికి మీ వంతు కర్తవ్యం సాయ సహకారాలు ఆర్థిక సహకారం అందించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య రేణుక పద్మావతి శంకరమ్మ రమణ నాగరాజు గురునాథం తదితరులు పాల్గొన్నారు

## అంధోల్ మైసమ్మ బోనాల బ్రాహ్మోత్సవలు



చౌటుప్పల్, జులై 11 (తెలంగాణ వాణి విలేకరి)

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం పరిధిలోని అంధోల్ మైసమ్మ బోనాల బ్రాహ్మోత్సవలు సందర్భంగా శుక్రవారం ర మల్కాపూర్ లోని శాలివాహనులు మొదటి బోనాలు తీశారు. మహిళలు అంగరంగ వైభవం గా బోనాలు తీసి అమ్మవారి కి మొక్కులు నెరవేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటేష్, రామలిగేశ్వర దేవాలయం చైర్మన్ మల్కాజ్గిరి బాబు, మాజీ ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, గంగాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సు

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.!**




హనుమకొండ జూలై 12 (తెలంగాణ వాణి టౌన్)

కాకతీయ మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్రస్థాయి రెండు రోజుల సదస్సుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. నేర విచారణలో ఫోరెన్సిక్ ఆధారాల ప్రధానమని తెలిపారు. వైద్యపరమైన ఆధారాలను విశ్లేషించడంతో పాటు న్యాయ ప్రక్రియలో ఫోరెన్సిక్ వైద్యులు సహాయం చేస్తారని పేర్కొన్నారు. అనుమానాస్పద మరణాలు, హత్యలు, ప్రమాదాలు, ఆత్మహత్యల వంటి సందర్భాల్లో ఫోరెన్సిక్ వైద్యులు పాత్ర గొప్పదని అన్నారు. ఫోరెన్సిక్ వైద్యుల సమస్యలను పార్లమెంట్ వేదికగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాది ఫోరెన్సిక్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని తద్వారా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించుకోవచ్చని ఎంపీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, ప్రిన్సిపల్ సంధ్య , ఫోరెన్సిక్ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ సుబేదా, ఉస్మానియా హెచ్ ఓ డి శ్రీధరాచారి, గాంధీ హెచ్ ఓ డి కృపా సింగ్, ఇతర ఫోరెన్సిక్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (జూలై 11 ) :

నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బీ, సాగునీటిపారుదల శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం కాకుండా వేగంగా చేపట్టాలన్నారు. అధికారులు, గుత్తేదారు సంస్థ సమన్వయంతో పనులు పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన వివరాలను, ఇప్పటివరకు వాటి పురోగతిపై కలెక్టర్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల గురించి సాగునీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హౌసింగ్ పిడి రవీందర్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్,హనుమకొండ,కాజీపేట తహసీల్దారులు రవీందర్ రెడ్డి, భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి కేయూ ఇంచార్జ్ డాక్టర్ జెట్టి రాజేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో,

కాకతీయ విశ్వవిద్యాలయంలో భారత రాష్ట్ర సమితి కాకతీయ విశ్వవిద్యాలయంలో జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్వి సీనియర్ నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య మరియు డాక్టర్ ఆరూరి రంజిత్ కుమార్ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజాక్షేత్రంలో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయనకు భగవంతుడు మరింత ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటూ ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం బి ఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కందికొండ తిరుపతి, కేయూ నాయకులు సురేష్, ప్రవీణ్,రాజేష్,రాకేష్,అనిల్ కుమార్, సునీల్ కుమార్,ప్రణయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అధిక జనాభా అనర్థాలకు మూలం

**మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్**

హుజూర్ నగర్ జూలై 11 తెలంగాణ వాణి

జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది లింగగిరి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ అధిక జనాభా అనర్థాలకు మూలమన్నారు. జనాభా వృద్ధి వలన ఆర్థిక అసమానతలు, నిరుద్యోగంపెరిగి ఆహార కొరత ఏర్పడతాయన్నారు. కుటుంబ నియంత్రణ అనేది జనాభా నియంత్రణ మాత్రమే కాదని మహిళల ఆరోగ్యంతో పాటు దంపతులు తమ జీవితాల్లో సంతోషంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా.. ఆరోగ్యంగా గడపడానికి అవసరమైన స్వేచ్ఛ ఇస్తుందనీ.,కుటుంబ ఆదాయంపై ఒత్తిడి తగ్గుతుందనీ ,జనన, మరాల రేట్ మరియు గర్భిణీ మృతులు తగ్గుతారు. పిల్లలు ఆరోగ్యంగా పెరగ గలిగే పరిస్థితి ఉంటుంది. ఇవన్నీ సాధించాలంటే కుటుంబ నియంత్రణ ఉండాల్సిందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్లు నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్ రత్నమేరీ, సూపర్వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## కరీంనగర్ లో ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు.

కరీంనగర్ బ్యూరో జూలై 11 ( తెలంగాణ వాణి)

సామాన్య కార్యకర్త, కార్పోరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రి గా బండి సంజయ్ కుమార్ ఎదగడం కరీంనగర్ జిల్లాకు చాలా గర్వకారణమని బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రోజు భాజాపా శ్రేణులు నగరంలో కేకులు కట్ చేసి... పలు సమాజిక కార్యక్రమాలు చేపట్టి... కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సంబరాలు చేశారు. ఇందులో బాగంగా బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు భగత్ నగర్ క్యాంపు కార్యాలయం వద్ద బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ మహిళలు, ప్రజలతో కలిసి క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. స్థానిక మహిళలు ప్రజలకు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేసి... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం కరీంనగర్ నగరంలో బీజేపి శ్రేణులు చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం, అన్నధానం కార్యక్రమాలను ప్రారంభించారు. నగరంలోని 32 వ డివిజన్ గిద్దెపెరుమాండ్ల దేవాలయం సమీపంలో బీజేపి నాయకులు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరం లో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభం చేశారు. ఈ శిబిరం లో పలువురు బీజేపి కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. రక్తదానం శిబిరం చేపట్టి రక్తదానం చేసిన బీజేవైఎం నాయకులను అభినందించారు. మరో వైపు సుభాష్ నగర్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మాజీ కార్పోరేటర్ చిగురు రవింధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం తెలంగాణ చౌక్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షులు కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు భారీ కేక్ కట్ చేసి... టపాసులు కాల్చుతూ సంబరాలు చేశారు. అనంతరం గిరిజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో లంబాడి సోదరిమనులతో కలిసి జన్మదిన సంబరాలు చేశారు. మరో వైపు హౌజింగ్ బోర్డ్ బోట్ జంక్షన్ వద్ద ఈస్టు జోన్ లో కచ్చకాయల రాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. అనంతరం టవర్ సర్కిల్ ప్రాంతంలో మాజీ కార్పోరేటర్ వంగల శ్రీదేవి పవన్ ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకల్లో కేక్ కట్ చేసి... అన్నదానం చేశారు. అనంతరం సౌత్ జోన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద బీజేపి నాయకులు నాంపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అన్నధానం చేశారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వం భాజాపా శ్రేణులంతా సంఘటితంగా ఉండి రాబోయే రోజుల్లో కరీంనగర్ బల్దియా పై కాషాయం జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉండాలని పిలపు నిచ్చారు. పెద్దలు బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్తగా కార్పోరేటర్ పదవి చేపట్టి... తాను ప్రాతినిధ్యం వహించిన డివిజన్ లో ప్రజలకు ఎన్నో సేవలు అందించారని తెలిపారు. అదే స్ఫూర్తితో కార్పోరేటర్ స్థాయి నుండి రెండు పర్యాయాలు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా మోది గారి ప్రభుత్వం లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హోదాలో దేశ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తుండటం కరీంనగర్ జిల్లాకు గర్వకారణం అన్నారు. పార్లమెంటు సభ్యునిగ కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటి, అమృత్ పథకాల ద్వారా నిధులు తెచ్చి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో బండి సంజయ్ కుమార్ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. అంతే కాకుండా బండి సంజయ్ కుమార్ రాబోయే రోజుల్లో కేంద్ర మంత్రి హోదాలో కరీంనగర్ తొ పాటు తెలంగాణ రాష్టానికి ఒక దిక్సూచిగా మారాలన్నారు. తెలంగాణ రాష్ట్రం లో భాజాపా అధికారంలోకి వచ్చేలా బండి సంజయ్ కుమార్ తన కర్తవ్యం పోషించేలా భగవంతుడు, అమ్మవారు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలన్నారు. వారి నాయకత్వం భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రం లో పార్టీ అధికారం లోకి వచ్చేలా అమ్మవారి దివేనలు ఉండాలని కోరారు. బండి సంజయ్ కుమార్ కు భగవంతుడు ఎల్లప్పుడు ఆయురాగ్యాలను ప్రసాదించాలని కోరుతూ.... జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



ధర్మారం: జులై 11 (తెలంగాణ వాణి విలేకరి)

మండల కేంద్రంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది, గ్రామపంచాయతీల్లో పాలకవర్గ పదవీకాలం పూర్తి అవడం పట్ల పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో పారిశుద్ధ్య పనులతో పాటు వివిధ రకాల పనులను పంచాయతీ సెక్రటరీలు చూసుకుంటున్నారు. శుక్రవారం ధర్మారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ గేటు ముందు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వెళ్లే దారిలో, గెస్ట్ హౌస్ ముందు మెయిన్ రోడ్డు పైన తడి పొడి చెత్త వేయడం వల్ల అటువైపు వెళ్లే ప్రజలకు దుర్వాసన వచ్చి అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నది . దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షానికి దోమలు ఈగలు వాటిపై వాలడం, కుక్కలు, పందులు చెత్తను చెదురు చేయడం వల్ల ఆ ప్రాంతంలో విపరీతంగా దుర్వాసన వస్తుంది. పంచాయతీల్లో పాలకవర్గ పదవీకాలం పూర్తవడం..ప్రతినెలా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోవడం, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు లేకపోవడంతో పల్లెల్లో పాలన గాడి తప్పిందని స్థానికుల వాదన. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉన్నత అధికారులు పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నాం.

## కల్తీ కల్లు తాగి ఆసుపత్రిలో చేరిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ :జూలై 11 (తెలంగాణ వాణి)

నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన పలువురు హైదరాబాదులో కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తుండగా హైదరాబాదులో కల్తీకల్లు తాగి కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన పోచవ్వ, నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన యాదమ్మ, మరియు నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన రాములు అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు చెప్పడం తప్ప చేతలు చేతకాని ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే మద్యాన్ని, సారాని, కళ్ళుని నిర్మూలిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వీరి అండతోనే కల్తీ కళ్ళు ను కల్తీ సారాను తయారుచేసి దానిలో డ్రగ్స్ వాడడం వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెలిసి వీటిని నిర్మూలించి తగిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే తోపాటు కృష్ణమూర్తి,ఆంజనేయులు, సతీష్, పురుషోత్తం, అనిల్, మహేందర్ తదితరులు ఉన్నారు.

## 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



కరీంనగర్ బ్యూరో జూలై 11 (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కదంబాపూర్, తొగరాయి గ్రామాలలో కోటి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలా నిర్మాణాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు. తొగ్రరాయి గ్రామంలో సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రహరీ, ఇందిరమ్మ గృహలకు భూమి పూజ కదంబ పూర్ లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు.అనంతరం కడంబాపూర్ మరియు తొగ్రరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులు గా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డుల మంజూరి పత్రాలను అందించారు.రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500 ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి 10 సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటివరకు నెరవేర్చమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం గ్రామాలలో మానేరు పరివాగ ప్రాంతం నుండి ఇసుక, మట్టిని అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను లారీల ద్వారా విక్రయించకుండా కేవలం గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు సరఫరా చేసే విధంగా సౌకర్యాన్ని కల్పించామని ప్రజలకు విడతల వారీగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతు బీమా రైతు భరోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తాను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయంలోనైనా ప్రజల కోసమే సేవ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గర్రెపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని రాబోవు రోజులో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామని గతంలో మహిళ గ్రూపులకు కొనసాగించిన పావలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించిన వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరమునర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. త్వరలో మహిళలతో పెద్దపల్లి హెడ్ కోటర్ లో మంత్రి సీతక్కతో మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై సమావేశాన్ని ఏర్పాటు కు కృషి చేస్తానని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు సాయిరి మహేందర్, దన్ నాయక్ దామోదర్ రావు,, సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లేపల్లి జానీ, ధన నాయక్ శ్రీనివాసరావు, పన్నాల రాములు, అమీరి శెట్టి రాజలింగం, సంతోష్ రావు, ఉస్తేం గణేష్, ఉప్పు సంపత్, ముద్దసాని సురేష్ రెడ్డి, మూల సత్యం గౌడ్, గోస్కుల సదయ్య, కొమురయ్య, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఏ ఈ సచిన్, గడ్డం అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలి

**- యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై, సైబర్ నెరలపై చైతన్యాన్ని తీసుకురావాలి.**

**- వార్షిక తనిఖీల్లో కొనరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

సిరిసిల్ల జూలై 11
(తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,నేరాల నియాత్రణయే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తు గ్రామాలను తరచు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.పెండింగ్లో ఉన్న కేసులు,కోర్టు కేసులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించిన జిల్లా ఎస్పీ. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%0% అమలు చేసిన తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీలు వారికి ఉన్న సమస్యలు గురించి అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్,రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ....ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది,అధికారులు పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేస్తూ తరచు తనిఖీ చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటిన అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు ప్రారంభించి వారితో కలసి వాలీబాల్ ఆడిన ఎస్పీ మహేష్ బి గితే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ రావు నగర్‌లో తొలి రోబోటిక్ కంటి శస్త్రచికిత్స కేంద్రాన్ని

# ప్రారంభించిన అమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రి





తెలంగాణ వాణి, కాప్రా, జూలై 11 :

అమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ ఏఎస్ రావు నగర్‌లో తమ నూతన ఆసుపత్రిని ప్రారంభించింది. దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న కంటి ఆసుపత్రుల్లో ఇది ప్రధానమైనది. ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ తెలుగు నటి అర్చన శాస్త్రి విచ్చేశారు. వైద్య నిపుణులు, ఇతర పెద్దల సమక్షంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కేంద్రం అమెరికన్ కంటి ఆసుపత్రి నెట్‌వర్క్‌లో కీలక మైలురాయిగా నిలుస్తోంది. హైదరాబాద్‌లో ఇది ఏడో ఆసుపత్రి. త్వరలో వనస్థలిపురం, కూకట్‌పల్లి, బంజారా హిల్స్, కొంపల్లి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో మరిన్ని కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి, కర్నూలు, సూళ్లూరుపేటలో కూడా త్వరలో ఆసుపత్రి సేవలు అందుబాటులోకి రానున్నాయి యాజమాన్యం వెల్లడించింది.నేత్ర వైద్య రంగంలో దార్శనికుడైన డాక్టర్ రమేష్ చంద్ర ఈ ఆసుపత్రిని స్థాపించారు. తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలకు ప్రపంచ స్థాయి కంటి సంరక్షణ అందించడమే వీరి యొక్క లక్ష్యం. అధునాతన చికిత్సలను సరసమైన ధరకే అందిస్తూ, అత్యాధునిక సాంకేతికతను, సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉంచి వైద్య ఖర్చుల అంతరాన్ని తొలగించడమే ఆయన ప్రధాన లక్ష్యం.

### కంటి సంరక్షణలో నూతన ప్రమాణాలు:

తొలిసారిగా ఈ ఆసుపత్రి ఏఐ సాంకేతికతతో పనిచేసే రోబోటిక్ లాసిక్ శస్త్రచికిత్సను ప్రవేశపెట్టింది. రోబోటిక్ క్యాటరాక్ట్ శస్త్రచికిత్సను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఇది ప్రపంచ స్థాయి నేత్ర వైద్య ఆవిష్కరణలను తెలుగు రాష్ట్రాలకు తీసుకొస్తుంది.అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ డైరెక్టర్, సీఈఓ జగదీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... "ఏఎస్ రావు నగర్‌లో అత్యంత అధునాతన కంటి ఆసుపత్రిని ప్రారంభించడం మాకు గర్వకారణం. ప్రపంచ స్థాయి కంటి సంరక్షణను తెలుగు ప్రజలకు అందించడమే మా లక్ష్యం. రోబోటిక్ శస్త్రచికిత్సలు, ఏఐ అనుసంధానంతో, అన్ని వయసుల వారికి కళ్లజోడు లేని, నొప్పి లేకుండా, కచ్చితమైన దృష్టిని పొందే శక్తినిస్తున్నాం" అని తెలిపారు.

### ఏఐ సహాయంతో రోబోటిక్ లాసిక్ శస్త్రచికిత్స - ఒక విప్లవం

తెలుగు రాష్ట్రాలలో ఏఐ-గైడెడ్ రోబోటిక్ లాసిక్‌ను అందించిన తొలి ఆసుపత్రి. దూరం, దగ్గరి దృష్టిని సరిచేస్తుంది. 18-50 అంతకంటే ఎక్కువ వయసుల వారికి అనుకూలం. కళ్లజోడు లేని, బ్లేడ్ లేని, అత్యంత ఖచ్చితమైన ఫలితాలు, వేగవంతంగా కోలుకోవడం, ఉన్నతమైన దృష్టి నాణ్యత రోబోటిక్ క్యాటరాక్ట్ శస్త్రచికిత్స - చూడగల కచ్చితత్వంబ్లేడ్‌లెస్, అత్యంత కచ్చితమైన సాంకేతికత.రోగి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక లెన్స్ అమరిక.వేగవంతంగా కోలుకోవడం, తక్కువ అసౌకర్యం.పాన్-ఇండియా దృష్టితో తెలుగు బ్రాండ్అమెరికన్ లేజర్ కంటి హాస్పిటల్ తెలుగు ప్రాంతాల్లో అతిపెద్ద కంటి సంరక్షణ బ్రాండ్‌గా ఎదగడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా, కంటి సంరక్షణ విధానాలలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతోంది. అనుభవజ్ఞులైన వైద్యుల క్లినికల్ నైపుణ్యం, రోగుల పట్ల దయ, అత్యాధునిక సాంకేతికతను ఇలాంటి అంశాలన్నింటినీ సమన్వయం చేస్తూ, సమగ్ర సేవలు అందిస్తోంది. అలా ఇది కంటి సంరక్షణలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖిస్తోంది. నేత్ర వైద్య రంగ దార్శనికుడు డాక్టర్ రమేష్ చంద్ర స్థాపించిన ఈ నెట్‌వర్క్, అంచెలంచెలుగా విస్తరిస్తోంది. కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం అత్యుత్తమ కంటి సేవలు అందిస్తోంది. ఇది సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన కంటి సంరక్షణను అందుబాటులోకి తెచ్చే సంకల్పాన్ని చాటి చెబుతోంది.ఉచిత క్యాటరాక్ట్ శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రారంభ కంటి సమస్యలున్న వారికి అండగా నిలుస్తోంది. అదే సమయంలో, ఏఐ-ఆధారిత రోబోటిక్ శస్త్రచికిత్సలతో అధునాతన చికిత్సా పద్ధతులను సైతం అందిస్తుంది. ఈ విస్తృత శ్రేణి సేవలు, రాజీ పడకుండా, అందరికీ ఉత్తమ కంటి చూపును అందించాలనే ఆసుపత్రి బ్రాండ్ నిబద్ధతను స్పష్టం చేస్తాయి.

# 14, 16 జీవోలను వెంటనే ఎత్తువేయాలి

**- కరీంనగర్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించిన గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు.**

**- కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు.**



కరీంనగర్ బ్యూరో జూలై 11 (తెలంగాణ వాణి)

గ్రానైట్ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమయ్యేలా రూపొందించిన జీవోనెం 14, 16లను వెంటనే ఎత్తివేయాలని ,గ్రానైట్ పరిశ్రమ యజమానులు కరీంనగర్ జిల్లా కేంద్రంలో కదం తొక్కారు. పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాల జీవనాధారం కోసం 2029లో విడుదల చేసిన జీవోనెం 4ను మరో రెండేళ్ళపాటు అమలు చేయాలంటూ. శుక్రవారం కరీంనగర్లో మహార్యాలీ నిర్వహించారు. స్థానిక మంకమ్మతోట పెట్రోల్ పంపు నుంచి మొదలైన ఈర్యాలీ నాకా చౌరస్థా, తెలంగాణ చౌక్, ప్రతిమ మల్టిప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. వందలాది మంది గ్రానైట్ క్వారీల యజమానులు, వేలాది మంది కార్మికులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఆనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేసి, తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. కరీంనగర్ జిల్లా గ్రానైట్ క్వారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఐ. విజయభాస్కర్ మాట్లాడుతూ.... ఈనెల 8న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోల ప్రకారం ప్రతి క్యూబిక్ మీటర్కు రూ.1,435 ప్రస్తుతం చెల్లిస్తున్న టాక్సికి అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడేళ్ళ క్రితమే రాయల్టీ పెంచగా, కరోనా అనంతరం ఎదురవుతున్న సమస్యలతో గ్రానైట్ పరిశ్రమ అచేతన స్థితికి చేరుకుందన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 20శాతం టాక్స్ పెంచటంతో తమ పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయల్టీ చెల్లింపుతో పాటు గ్రానైట్ రవాణా చార్జీలు మొత్తం కలిపి అమ్మకం ధరలో 65శాతానికి పైగా ఖర్చవుతున్నట్లు ఆయన వాపోయారు ప్రభుత్వం అందించే రాయితీలు కుదిస్తూ, పన్నులు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా పెంచుతుండటంతో లాభాలు దేవుడెరుగు నష్టాలు మీద పడుతున్నాయన్నారు. వరుసగా ఎదురవుతున్న నష్టాలు భరించలేక వందల సంఖ్యలో క్వారీలు మూతపడ్డాయన్నారు. ఇదే సమయంలో గత ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్తోతో పాటు కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో సైతం గ్రానైట్ పరిశ్రమను ఆదుకునేందుకు ప్రస్తుతమున్న టాక్సీలు తగ్గించినట్లు 10శాతం మాత్రమే వసూలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీంతో, తెలంగాణకు చెందిన బయ్యర్లు, కార్మికులు ఆయా రాష్ట్రాలకు తరలివెళ్తున్నారని అన్నారు. జిల్లాలో 950కి పైగా గ్రానైట్ పరిశ్రమలు ఉండగా, ప్రస్తుత పరిస్థితుల్లో 60 నుంచి 70 మాత్రమే పనిచేస్తుండగా, ప్రభుత్వం ఈనెల 8న విడుదల చేసిన జీవోలతో ఇవి కూడా మూతపడే స్థితికి చేరుతున్నాయన్నారు. చతికిలపడుతున్న గ్రానైట్ పరిశ్రను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనేక ఆటుపోట్ల నడుమ కొనసాగుతున్న ఈ పరిశ్రమ కోలుకోవాలంటే వెంటనే రాయల్టీ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చెల్లిస్తున్న సీనరేజీ ఫీజులో 40శాతం తగ్గించాలని, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ కంట్రిబ్యూషన్ ను 20శాతం నుంచి 10శాతానికి తగ్గించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా 30 వేలకు పైగా కార్మికుల కుటుంబాలను పోషిస్తున్న ఈ పరిశ్రమను ఆదుకోకపోతే, ప్రభుత్వాదాయం తగ్గటంతో పాటు కార్మికుల కుటుంబాలు అంధకారంలో పడుతాయని ఆయన తేల్చిచెప్పారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జి. సుధాకర్, తిరుపతిగౌడ్, వంశీకృష్ణతో పాటు నాయకులు సతీష్ రెడ్డి, కృష్ణ కాల్వ, జిత్తువ్యాస్, సురేష్ రెడ్డి, మల్లారెడ్డి, కన్నూరి సురేశ్ తో పాటు వంద మందికి పైగా గ్రానైట్ క్వారీ ఓనర్లు, 3వేల మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**- రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలి.**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**



సిరిసిల్ల, జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)

సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.సిరిసిల్ల, వేములవాడ ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరగడానికి గల కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ... రోడ్ల వద్ద ఉన్న ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు ప్రాణాలు కోల్పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్ లను మూసి వేయాలని, రోడ్డుపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను చెక్ చేసేందుకు స్పీడ్ గన్స్ కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్లలోని వెంకటాపూర్ జంక్షన్, వేములవాడ నాంపల్లి ఐ రోడ్ , అనుపురం , ముస్తాబాద్, తంగళ్ళపల్లి, పెద్దూరు రగుడు జంక్షన్ ల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డుకు సమీపంలో ఉన్న పాత బావుల పూడ్చివేత , రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు ఇతర రోడ్ల లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సమీపంలో గల ఆయుష్మాన్ భారత్ అమలు చేసే ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు ఫోన్ చేయాలి అనే అంశం ప్రస్తుత ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు.రోడ్ల వెంబడి ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని సూచించారు.జిల్లాలో ఉన్న సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో రోడ్డు పై ఉన్న అనవసర బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో టి జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు, ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ,వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ , డీఈవో వినోద్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎంహెచ్వో రజిత మున్సిపల్ కమిషనర్లు, పోలీసు ఎక్సైజ్ అధికారులు సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వాణి



## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న బొలేరో,ట్రాక్టర్ లు పట్టివేత



కోహెడ:జులై 11(తెలంగాణ వాణి విలేకరి)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వింజపల్లి గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల కోసం అని చెప్పుకుంటూ మూడు బొలెరో వాహనలలో ఇసుక నిప్పుకుని వింజపల్లి గ్రామం నుండి చిన్నకోడూర్ బెజ్జంకి మండలలకు అక్రమంగా ఇసుకను తీసుకువెళుతున్నారని విశ్వాసనీయ సమాచారం రాగా వెంటనే గ్రామంలోకి వెళ్లిగా ఇసుక నిప్పుకొని ఎదురుగా వస్తున్నా 1.టిఎస్ 36టిఏ4908 వాహనం యజమాని అక్కరవేణి జంపయ్య తండ్రి రాజమల్లు 2.టిజి 36టి 0533 యజమాని గర్రెపల్లి శ్రావణ్ తండ్రి రాములు 3.టిజి 36టి 0241 గీకురు ప్రశాంత్ తండ్రి సంపత్ వింజపల్లి గ్రామస్తులు కాగా మండలంలోని నారాయణపూర్ వాగు నుండి హుస్నాబాద్ మండలానికి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ టీఎస్15 యుసి 1178 వాహన యజమాని అప్పల సంపత్ తండ్రి రాజయ్య ఇందుర్తి గ్రామం చిగురుమామిడి మండలం గల వాటిని పట్టుకొని వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోహెడ ఎస్ఐ తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ పెంచడం పట్ల హర్షం..

### ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



ధర్మారం: జులై 11(తెలంగాణ వాణి విలేకరి)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా జనాభాలో దాదాపు సగం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిత్యం కోసం వారి రాజకీయ చైతన్యం కోసం గురువారం రాత్రి మంత్రి మండలి సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంత కుమారి హాజరై పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎల్ రూప్ల నాయక్, బ్లాక్ టు అధ్యక్షుడు కే రవీందర్ రెడ్డి, కొత్త నరసింహులు, పాలకుర్తి రాజేశం గౌడ్, రామడుగు గంగారెడ్డి, దేవి లావణ్య, ఏదుళ్ళ అంజయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.

**- గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలి.**

**- స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి.**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**




కరీంనగర్ బ్యూరో జులై 11 (తెలంగాణ వాణి)

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల అనేక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా ఏడాది కాలంలో 13 మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళా గ్రూపు సభ్యులు తప్పనిసరిగా ఈ సేవలు వినియోగించుకొని ఇతర మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలు అందుతున్నాయని, ఆహారంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని, ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు.చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... జిల్లాలో ఏడాదికాలంగా నిర్వహిస్తున్న శుక్రవారం సభ ద్వారా అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతున్నామని తెలిపారు. మహిళల%ఎబ% కుటుంబ, ఆరోగ్య తదితర సమస్యలు ఏమున్నా శుక్రవారం సభలో వెల్లడించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలు, పిల్లలు ఆరోగ్యం పై శుక్రవారం సభలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, వైద్యారోగ్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో గోరింటాకు సంబరాలు



జగిత్యాల/ వెల్గటూర్: (తెలంగాణ వాణి ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో ఆషాడ మాసం సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సమాజంలో జరిగే ప్రతి విషయం తెలియజేప్పాలని సదుద్దేశంతో ప్రతీ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. పూర్వకాలంలో గోరింటాకు ధరించడం వల్ల వర్షాకాలంలో సంభవించే క్రిములు, చిన్న చిన్న బ్యాక్టీరియాలు మన చేతి పైకి రాకుండా గోరింటాకు అడ్డుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎ. జ్యోతి, రాజేష్, శ్రావణి, అంజలి, సమత,కార్తిక, కళ్యాణి, రజిత, శిరీష. జీ, స్వప్న, సువర్ణ, అనుష, సాహితీ, మంజు భార్గవి, మల్లేశ్వరి, ఆండాళ్, మమత ,9శిరీష . వి,సంధ్య, రజిత , మానస, వనిత విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం




జగిత్యాల: జులై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యన్ సంగీత రాణి డి సుజాత జి శ్రీలత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ జనాభా విస్ఫోటనం వలన కలిగే లాభనష్టాలు దుష్పరిణామాలు ఫలితంగా దేశంలో పేదరికం నిరుద్యోగం సామాజిక అసమానతలు ఎలా పెంపొందించబడతాయో ఫలితంగా దేశ అభివృద్ధి ఎలా కుంటుపడుతుందో వివరించారు. భావిభారత పౌరులుగా జనాభా విస్ఫోటనాన్ని నియంత్రించే బాధ్యత విద్యార్థులదే అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చిన కళాశాల మొదటి సంవత్సరం బీకాం విద్యార్థిని అధిక ఆనంను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అధ్యాపకులు అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, హెల్త్ క్లబ్ కో – ఆర్డినేటర్ జి నీరజ, జమున, మల్లికార్జున్, జ్యోత్స్న కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## 640 డబుల్ బెడ్రూం ఇండ్లను లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయిస్తాం

**- ఎమ్మెల్యే గంగుల బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యుల మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి.**

కరీంనగర్ బ్యూరో జులై 11 (తెలంగాణ వాణి)

ఆనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీగా ఆందోళన చేశాం. ఈనాడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంగా అభివృద్ధి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు మాజీ శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని వాళ్ల పాలనలో అద్భుతాలు సృష్టిస్తే ఇప్పుడు అవన్నీ ఆగిపోయినట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని పదేళ్లలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి మేడిగడ్డ ప్రాజెక్టు కట్టిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయినట్టు వీళ్లు చేసిన అభివృద్ధి పనులు అదే విధంగా ఉన్నాయని నరేందర్ రెడ్డి విమర్శించారు.కరీంనగర్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అధికారులు పూర్తి చేశారని అందులో అర్హులైన బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలతో పాటు అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని టెక్నికల్ గా ఇందిరమ్మ కమిటీ నియామకం కొంత ఆలస్యం అయిందని త్వరలో అందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నట్టు గతంలో చింతకుంట లోని 640 డబుల్ బెడ్రూం ఇండ్ల విషయంలో ఆందోళన చేసింది వాస్తవమేనని పది సంవత్సరాలలో వాళ్ళు కట్టింది అవి మాత్రమే అని వాటిని కూడా పూర్తి చేసి ఇవ్వలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 3500 చొప్పున అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆ 640 డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా త్వరలో పూర్తి చేసి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు అందజేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు అక్కడక్కడ గుంతలు ఉన్న రోడ్లను కూడా తవ్వి పనులు ప్రారంభించినట్టు చూపించి ఓట్లు దండుకున్నారని అవన్నీ ఒకేసారి పూర్తి చేయాలని ఇప్పుడు డిమాండ్ చేస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముందుకు వెళుతుందని తప్పకుండా అవి కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తుందని అన్నారు.పాత మున్సిపల్ గెస్ట్ హౌజ్ ఏరియాలో నిర్మించిన బిల్డింగ్ పూర్తి చేయకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పూర్తి చేయాలని ఆనాడు ఆందోళన చేస్తే ఆనాటి పాలకులు పట్టించుకోలేదని దాన్ని అందుబాటులోకి తేవడం కోసం 78 లక్షలతో త్వరలో పనులు ప్రారంభించబోతున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన జేబులో ఇవ్వనప్పుడు సైకిళ్ల పంపిణీ మోదీ బర్త్ డే గిఫ్ట్ ఎలా అవుతుందని ఒకేసారి రెండు వేల సైకిళ్లు ఇవ్వడం వల్ల పిల్లలు ఆ సైకిళ్లు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడ్డారని సిక్ వాడి దగ్గర ఒక అబ్బాయి అదుపు తప్పి పడిపోవడం వల్ల ఆసుపత్రిలో చేర్పించి తల్లిదండ్రులు చికిత్స అందించారని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దన్న సింగ్,దండి రవీందర్,ఆస్తాపురం రమేష్,కుర్ర పోచయ్య,అనిల్ కుమార్,సుదర్శన్,జొన్నల రమేష్, మాసూమ్ ఖాన్,అంజయ్య,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### బి ఎస్ పి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య



చింతపల్లి జులై 11( తెలంగాణ వాణి ప్రతినిధి)

చింతపల్లి మండలం అనాజిపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారాయని చింతపల్లి మండల బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తుందని మండిపడ్డారు. నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇండ్ల పంపిణీ గురించి పట్టించుకోకపోవడం దారుణ%శీ% అన్నారు. వర్షాకాలం కావడంతో ప్రస్తుతం నివసిస్తున్న ఇండ్లు శిథిలా వ్యవస్థకు చేరి వర్షానికి కురుస్తున్నాయని, ఎప్పుడు కూలిపోతాయో అన్న భయంతో నివాసితులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా రక్త దానం చేసిన బీజేపీ నాయకులు



చిగురుమామిడి జులై 10 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ,ముదిమానిక్యం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ పాల్గొని మాట్లాడుతూ దాదాపు ఇరవై మంది యువకులు రక్త దానం చేశారానీ, తమ ప్రియతమ నాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని,పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ స్కూలాల్లో చదువుకునే పదవ తరగతి విద్యార్థులకు, చదువుకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసినందుకు బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే చిగురుమామిడి మండలానికి, వస్తాయని , పేద ప్రజలకు ఇంకా సేవ చేయాలని ,అమ్మవారిని కోరుకుంటున్నామని తెలిపారు . అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ ,జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య ,గర్ధన్ సతీష్ ,బండి ఆదిరెడ్డి, బుధర్థి మహేందర్, కొమిరే రాజయ్య ,జుపాక రాకేష్ పైడిపల్లి తిరుపతి పేసరి హరీష్ ,పున్నం రాజలింగం ,మిదిదొడ్డి ప్రశాంత్ ,సిద్దెంకి అనిల్, కయ్యం రజినీకాంత్, బుస చెందు, పెంటం కళ్యాణ్ ,ముసాపురి రాజేష్ , నమిలికొండ ప్రశాంత్, గట్టు అజయ్, ఈశ్వర్ , బోయిని సందీప్ ,పైసా కార్తీక్, పైసా ప్రణీత్ ,బొయిని ,చరణ్ తేజ ,తదితరులు ,పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, భూదాతల చిత్రపటాలకు పాలాభిషేకం



జగిత్యాల /బుగ్గారం :జులై 11 (తెలంగాణ వాణి విలేకరి )

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎంపీడీఓ, తాసిల్దార్ భవనాల నిర్మాణానికి సహకరించిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భవనాలకు భూమిని దానం చేసిన కీర్తిశేషులు జీ.వి. సదాశివరావు వారికి ధన్యవాదాలు తెలుపుతూ బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో ఈరోజు స్లాబ్ పోస్తున్న సంధర్భంగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ ,జిల్లా ప్రదాన కార్యదర్శి పెద్దానవేణి శంకర్,మాజి సర్పంచ్ లు మసర్తి రాజిరెడ్డి, తాండ్ర సత్యనారాయణ రావు,కొండపల్లి సంతోష్ రావు, మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ లు జంగ శ్రీనివాస్, తడేపు లింగన్న, నగునూరి పెద్ద రామగౌడ్, దసర్థి పోషన్న,రాజేశం, పల్లెర్ల భూమయ్య,బొద్దుల లక్ష్మణ్,గుర్రాల గంగారాం, నగునూరి వెంకన్న,ఆకుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం మన అందరి బాధ్యత

### ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్



మెదక్ / టేక్మాల్ / జూలై 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

పెద్దశంకరంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్ ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం మనందరి బాధ్యతగా తీసుకోవాలని వాటిని సంరక్షించాలని పెద్దశంకరంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన టేక్మాల్ లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన వనమాహిత్సవంలో కార్యక్రమం లో పాల్గొని మొక్క నాటారు. భావితరాలకు మనము ఇచ్చే సంపద ఆక్సిజన్ అని, ఆక్సిజన్ చెట్ల ద్వారా వస్తుందని అవగాహన గ్రామ గ్రామాలలో చెట్లు నాటి కార్యక్రమాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు ప్రతి మనిషి తన జీవిత కాలంలో ఒక ఐదు మొక్కలు నాయన నాటాలని వాతావరణ కాలుష్యాన్ని నివారించడం కోసం చెత్తను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుఈ సందర్భంగా ఎఫ్ఆర్వో వికాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టేక్మాల్ ఫారెస్ట్ బిట్ ఆఫిసర్ అంజర్,ఆశ్రమ పాఠశాల వార్డెన్ యదయ్య పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు





చిగురుమామిడి జులై 10 (తెలంగాణ వాణి విలేఖరి)

తమతో కలిసి చదువుకున్న స్నేహితుడి ఆనారోగ్యం గురించి తెలుసుకున్న చిన్ననాటి మిత్రులంతా కలిసి లక్షా ఎనిమిది వేల ఐదు వందలరూపాయలను, హైదారాబాద్ హస్పిటల్ లో ఉన్న అతని భార్య కూన రజితకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్బంగా బూడిద సదాశివ ,అందె చిన్న స్వామి మాట్లాడుతూ ఇందుర్తి గ్రామానికి చెందిన తమ స్నేహితుడు కూన సాయిబాబా బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అవడంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని 1997–1998 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న క్లాస్మెంట్స్ సాయి బాబా కుటుంబానికి అండగా నిలిచేందుకు ఒక లక్షా ఎనిమిది వేల, ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని సాయి బాబా భార్య రజితకు అందజేసి, చికిత్స పొందుతున్న సాయిబాబాను చూసి ఆరోగ్య పరిస్థితి గురించి రజితను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మేకల కుమార్, వోద్దిరాల విజయ్ కుమార్, పులి శ్రీనివాస్, అంతగిరి సాయిలు, సుతారి శ్రీనివాస్, బూడిద బాలు తదితరులు ఉన్నారు.

## నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### బి ఎస్ పి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య

చింతపల్లి జులై 11( తెలంగాణ వాణి ప్రతినిధి)

చింతపల్లి మండలం అనాజిపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారాయని చింతపల్లి మండల బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తుందని మండిపడ్డారు. నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇండ్ల పంపిణీ గురించి పట్టించుకోకపోవడం దారుణ%శీ% అన్నారు. వర్షాకాలం కావడంతో ప్రస్తుతం నివసిస్తున్న ఇండ్లు శిథిలా వ్యవస్థకు చేరి వర్షానికి కురుస్తున్నాయని, ఎప్పుడు కూలిపోతాయో అన్న భయంతో నివాసితులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం పట్టించుకోని అబ్కారీ శాఖ అధికారులు

### లంకదాసరి కళ్యాణ్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి




సైదాపూర్: జూలై :11 (తెలంగాణ వాణి విలేఖరి )

సైదాపూర్ మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న పట్టించుకోకుండా అబ్కారీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లంకదారి కళ్యాణ్ అగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఒకటి నుంచి 12 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తూ వైన్ షాపులలో అడ్వాన్సులు పెట్టి అధిక ధరలకు పల్లెల్లో మద్యం విక్రయిస్తున్న పట్టించుకోకుండా బెల్ట్ షాపులకి వత్తాసు పలుకుతున్న ఎక్సైజ్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విధంగా గ్రామాల్లో మద్యం షాపులు ఉండడం ద్వారా యువత సామాన్య కుటుంబాలు మద్యానికి బానిసలై మధ్యలోనే వారి జీవితాన్ని అంతం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత చదువుకునే వ్యక్తులు తాగుబోతులుగా మారుతున్నారని ఈ విధంగా జడగడం ద్వారా పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన అన్నారు మండలంలోని వైన్ షాపులో యజమాన్యాలు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని గ్రామాల్లోకి స్టిక్కర్లు వేసి సిండికేట్గా మారి బెల్ట్ షాపులకు మద్యం తరలించి గ్రామాల్లో అధిక ధరలకు అమ్మకాలు జరిపి వైన్ షాపుల యాజమాన్యాలు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు బెల్ట్ షాపుల్లో స్టిక్కర్ లేకుండా అమ్ముతున్న వ్యక్తులను వైన్స్ యజమానులు పోలీసులకు పట్టిస్తూ స్టిక్కర్లు ఉన్న మధ్యాన్ని అమ్ముకోవాలని వారు నియమించుకున్న వ్యక్తులతో గ్రామాల్లోని బెల్ట్ షాపులను సూపర్వైజింగ్ చేపిస్తూ అక్రమమద్యం దందా చేస్తున్నారని ఆయన అన్నారు మండలంలో గొలుసు మద్యం షాపులకు అబ్కారి శాఖ అండదండలు ఉన్నట్టు ప్రజలు విశ్వసనీయంగా చర్చించుకుంటున్నారని తక్షణమే మండలంలోని బెల్ట్ షాపులను నియంత్రించకుంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ అనుబంధ ప్రజా సంఘాలను మహిళా సమాఖ్య, యువజన సమాఖ్య సంఘాలను కలుపుకొని ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

## మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి.

### ఏపీఎం రవి వర్మ



మొగుళ్ళపల్లి జూలై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని మొగుళ్లపల్లి ఏటీఎం రవివర్మ అన్నారు శుక్రవారం వెలుగు మండల సమైక్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమాలపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్న విషయం విధితమే. కావున ప్రతి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం మరియు సీసీలు బాబురావు శ్రీనివాస్ ప్రవీణ్ వివో లు మహిళలు పాల్గొన్నారు

## బాధితుడికి ఫోన్ ఇచ్చిన ఎస్ఐ శ్రావణ్ కుమార్.



చిట్యాల జులై 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)

చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన తీగల నాగరాజు గత కొన్ని రోజుల క్రితం కాలేశ్వరంలోని సరస్వతీ పుష్కరాలకు పోయి వస్తున్న క్రమంలో నాగరాజుది వివో ఫోన్ మార్గమధ్యలో ఎక్కడో పడిపోయిందని చిట్యాల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగ . కానిస్టేబుల్ లాల్ సింగ్ సిఈఐఆర్ పోర్టల్ లో పొందుపరిచి మొబైల్ ను శుక్రవారం రోజున తీగల నాగరాజును చిట్యాల పోలీస్ స్టేషన్ కు పిలిపించి స్టేషన్ లొ ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ బాధితుడికి ఫోన్ ఇవ్వడం జరిగింది.అనంతరం బాధితుడు సంతోషాన్ని వ్యక్తపరిచాడు.

RNI NO.APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం 12 జులై 2025

## మనిషి “సమయం లేదు” అంటూ తనను తానే మర్చిపోయాడు.

సాంకేతికత పెరిగింది ప్రపంచం సులభమైంది.!వేగం పెరిగింది దూరాలు దగ్గరయ్యాయి.! ఆధునికత పెరిగింది అవకాశాలు పెరిగాయి.

నేటి సమాజంలో జీవించే మనుషుల కథనం!! పన్నెండు గంటల ప్రయాణం నాలుగు గంటల్లో పూర్తవుతోంది,

అయినా మనిషి అంటున్నాడు సమయం లేదని.పన్నెండు మందితో ఉండే కుటుంబం ఇద్దరికి చేరిపోయింది,అయినా మనిషి అంటున్నాడు సమయం లేదని.నాలుగు వారాలు పట్టే సందేశం ఇప్పుడు నాలుగు సెకండ్లలో వస్తోంది,

అయినా మనిషి అంటున్నాడు సమయం లేదని.ఒకప్పుడు దూరంలోని మనిషి ముఖం చూడటానికి సంవత్సరాలు పట్టేది

ఇప్పుడది కేవలం ఒక సెకండ్లో కనిపిస్తోంది

అయినా మనిషి అంటున్నాడు సమయం లేదని ఇంట్లో పైకి కిందకి వెళ్ళడానికి పట్టే శ్రమ

ఇప్పుడు ఎలివేటర్ వల్ల క్షణాల్లో ముగుస్తోంది,

అయినా మనిషి అంటున్నాడు సమయం లేదని బ్యాంక్ లో గంటల తరబడి క్యూలో కూర్చున్న మనిషి,

ఇప్పుడు మొబైల్ లో కొన్ని సెకన్లలో లావాదేవీలు చేస్తున్నాడు అయినా మనిషి అంటున్నాడు సమయం లేదని వారాలు పట్టే ఆరోగ్య పరీక్షలు

ఇప్పుడు కొన్ని గంటల్లో పూర్తవుతున్నాయి,

అయినా మనిషి అంటున్నాడు సమయం లేదని ఒక చేతిలో స్కూటీ హ్యాండిల్ ఇంకో చేతిలో ఫోన్ ఎందుకంటే ఆగి మాట్లాడేందుకు సమయం లేదని కారు నడుపుతూనే ఒక చేతిలో స్టీరింగ్,ఇంకో చేతిలో వాట్సాప్

ఎందుకంటే సమయం లేదని ట్రాఫిక్ జామ్ అయితే రెండు లైన్లు దాటుతూ మూడో లైన్ తయారు చేస్తాడు

ఎందుకంటే సమయం లేదని..నాలుగురితో కూర్చున్నా అసహనంగా ఫోన్లో వేలు వేశాడు

ఎందుకంటే ఎక్కడికో వెళ్ళాలి సమయం లేదని.. ఒక్కడిగా ఉన్నప్పుడు శాంతిగా ఉంటాడు,కానీ ఎవరైనా ఎదురుగా ఉంటే అసౌకర్యంగా ఫోన్ చూస్తాడు ఎందుకంటే సమయం లేదని.!పుస్తకం చదవడానికి సమయం లేదు,తల్లిదండ్రులకు ఫోన్ చేయడానికి సమయం లేదు,

మిత్రుడిని కలవడానికి సమయం లేదు,

ప్రకృతిని ఆస్వాదించడానికి సమయం లేదు.కానీ ఐపీఎల్ కోసం సమయం ఉంది,

నెట్‌ఫ్లిక్స్ కోసం సమయం ఉంది రీల్స్ కోసం సమయం ఉంది రాజకీయాలపై చర్చల కోసం సమయం ఉంది,కానీ తనకోసం సమయం లేదు.

ప్రపంచం సులభమైంది,
వేగం పెరిగింది,
సాంకేతికత దగ్గరైంది,
దూరాలు తగ్గాయి,
ఆధునికత పెరిగింది,
అవకాశాలు వచ్చాయి.
కానీ మనిషి “సమయం లేదు”
అంటూ తనను తానే మర్చిపోయాడు.
నిశ్శబ్దంగా కూర్చుని
తనతో మాట్లాడుకోవడానికి,
తనను అర్థం చేసుకోవడానికి,
కేవలం ఒక్క నిమిషం
హాయిగా నవ్వడానికి
సమయం లేదు అంటున్నాడు.
ఒకరోజు నిజంగానే
సమయం వెళ్లిపోతుంది.
ఆఖరి క్షణంలో అర్థమవుతుంది,
ఏమంటే సమయం ఉండింది కానీ మనమే “సమయం లేదు” అంటూ జీవించడాన్ని మరిచిపోయామని.

కాబట్టి,ఈరోజే నిర్ణయం తీసుకోండి మీకోసం కొద్దిగా సమయం కేటాయించండి,

బంధాల కోసం కొంత
సమయం పెట్టండి,
మనసు కోసం ప్రశాంతత కోసం,జీవితమ్ అర్థం చేసుకోవడం కోసం

కొంత సమయం వెచ్చించండి.ఎందుకు భూమిమీదకి వచ్చాం

అని ఆలోచించడానికి సమయం లేదు”అనేది నిజం కాదు,అది కేవలం అలవాటు మాత్రమే.

దానిని మార్చాలి.

అందరు బాగుండాలి అందులో మనముండాలి.



**పాటిల్ ఉదయ్ కుమార్ తెలంగాణ వాణి ప్రతినిధి**
**సంగారెడ్డి(కంగ్టి)**
**99492 72402**

## రష్యా నుంచి చమురు దిగుమతులు

### ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది

### కేంద్ర పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి

న్యూఢిల్లీ,జూలై11(తెలంగాణవాణి)

రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

-----------------

## కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

### జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ

టోక్యో,జూలై11(తెలంగాణవాణి)

ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మీటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించు కునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది. జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్‌ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబోరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపీడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

--------

## ఇంధన సరఫరా స్విచ్‌లో ఆఫ్ అయ్యాయా

### ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం

వాషింగ్టన్,జూలై11(తెలంగాణవాణి)

ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది. అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు- పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు. మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచనాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు- వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఎఫ్ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకుసాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు-చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

--------------------

## అహంకారమే పతన హేతువు ! (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,జూలై11(తెలంగాణవాణి)

ప్రతి వ్యక్తీ గొప్పవాడు కావాలని కలలు కంటుంటాడు. కొందరు విశేషంగా ధనం సంపాదించి, తాము గొప్పవారమనే భ్రమతో గర్విస్తారు. మరికొందరు హోదా లభించగానే అధికార దర్పం, అహంకారం ప్రదర్శిస్తారు. ఇది సహజం. కానీ, అందరికన్నా గొప్పవాడు కావాలని కొందరు ఆరాటపడతారు.అలా కావటానికి చేతనైన అన్ని రకాల విధానాలూ అనుసరిస్తారు. అడ్డదారులు తొక్కుతారు. అవినీతికి సిద్ధపడతారు. అనాయాసంగా, నిస్సంకోచంగా అబద్దాలు ఆడతారు. ఇది కూడా ఆధిక్యతాభావం వల్లనే!కొందరు తమకంటే అందరూ తక్కువ స్థాయిలోనే ఉండాలని కోరుకుంటారు. తమకన్నా ఎవరు మించిపోతున్నా భరించలేరు. అసూయతో కుమిలిపోతారు. వారిమీద కక్షగా ఉంటారు. అవకాశం లభిస్తే, ఏదో విధంగా, తమకన్నా అధికులకు అపకారం చేస్తారు. వారికి కష్టనష్టాలు కలిగినప్పుడు, లోలోపల సంతోషపడుతూ, పైకి కపట సానుభూతి ప్రకటిస్తారు.దుర్యోధనుడికి సుయోధనుడు అనే మరొక పేరు ఉంది. నిజానికి అతడు అసూయాధనుడు. పాండవుల ఔన్నత్యాన్ని, ఆధిక్యతను సహించలేక పోతుండేవాడు. బాల్యం నుంచే పాండవుల పట్ల అసూయ, ద్వేషం కలిగి ఉండేవాడు. అసూయ అగ్ని వంటిది. ద్వేషమూ అంతే.ఏ కర్ర నిప్పు ఆ కర్రనే కాల్చినట్టు, ఎవరు అసూయాపరులో, వారినే అసూయాద్వేషాలు దహిస్తాయి. ఇది నిత్య సత్యం.

--------------------

## బలూచీలో 9మంది ప్రయాణికుల కాల్చివేత

లాహోర్,జూలై11(తెలంగాణవాణి)

బస్సులో ప్రయాణిస్తున్న వారిలో తొమ్మిది మందిని కిందకు దించి దారుణంగా కాల్చి చంపారు. ఈ సంఘటన పాకిస్తాన్‌లోని అల్లకల్లోల బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. ప్రావిన్స్‌లోని జోబ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ప్రయాణీకుల బస్సు నుండి పంజాబ్‌కు చెందిన తొమ్మిది మంది ప్రయాణికులను దింపి.. తిరుగుబాటు-దారులు కాల్చి చంపారని అసిస్టెంట్ కమిషనర్ జోబ్ నవీద్ ఆలం తెలిపారు. క్వెట్టా నుండి లాహోర్‌కు వెళ్తున్న బస్సును ఆపి ప్రయాణికుల ఐడి కార్డులను తనిఖీ చేసి.. వారిలో తొమ్మిది మందిని కిందకు దింపి కాల్చి చంపారు. మృతులు పంజాబ్ ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారిగా గుర్తింపు. తొమ్మిది మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారని ఆయన అన్నారు.

-------------

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

### కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక

### విమర్శలు గుప్పించిన మాజీమంత్రి

హైదరాబాద్,(తెలంగాణవాణి)

కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు.సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

-----

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

తిరుమల,జూలై11(తెలంగాణవాణి)

టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు-పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

--------

## కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

### విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు

### ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం

అమరావతి,జూలై11(తెలంగాణవాణి)

కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందించారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. నిందితులపై కఠిన చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ- నియమించి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ-.. చక్రవర్తితో పాటు- మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినట్లు- విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.. నిందితులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నారు అధికారులు..

-------------

## అత్యధిక జనాభా మనకో అసెట్



### మానవ వనరులను వినియోగించుకోవాలి

### జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

అమరావతి,జూలై11(తెలంగాణవాణి)

జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలు తక్కువ కాదు.. జనాభా లో

50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

------------------

# వరుస బంతుల్లో ఐదు వికెట్లు

క్రికెట్? మ్యాచ్?లో ఓవర్?లో ఒక వికెట్ పడగొట్టడం కోసం బౌలర్లు ఎంతో శ్రమిస్తారు. ఒక్కోసారి సింగిల్ ఓవర్?లోనే రెండు, మూడు వికెట్లు కూడా కూల్చుతారు. అలా అప్పుడప్పుడు హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తా చాటుకున్న సందర్భాలూ మనం చూశాం. కానీ వరుస బంతుల్లో ఓ బౌలర్? ఐదు వికెట్లు పడగొడితే అది రికార్డే కదూ! ఇలాంటి అరుదైన సంఘటన నిజంగానే నమోదైంది. ఐర్లాండ్?కు చెందిన ఆల్ రౌండర్ కర్టిస్ కాంఫర్ ప్రపంచ క్రికెట్?లో చరిత్ర సృష్టించాడు. అతడు ఇంటర్- ప్రావిన్షియల్ %ు%20 ట్రోఫీలో ఈ లైఫ్ టైమ్ అచీవ్?మెంట్ సాధించాడు. ఈ టోర్నీలో రీసెంట్?గా నార్త్ వెస్ట్ వారియర్స్- మున్స్టర్ రెడ్స్ మధ్య జులై 10న మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?కు డబ్లిన్‌లోని శాండీమౌంట్‌లోని పెంబ్రోక్ క్రికెట్ క్లబ్ వేదికైంది. ఈ మ్యాచ్?లోనే కర్టిస్ కాంఫర్ అరుదైన ఘనత సాధించి, ప్రపంచ రికార్డుల్లోకెక్కాడు.189 పరుగుల ఛేదనలో నార్త్ వెస్ట్ వారియర్స్ 11.4 ఓవర్లకు 87-5 స్కోర్?తో ఉంది. ఈ ఓవర్?లో చివరి రెండు బంతుల్లో కాంఫర్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 12వ ఓవర్?లో ఒక పరుగు వచ్చింది. దీంతో వారియర్స్ జట్టు 13 ఓవర్లకు 88-7తో నిలిచింది. 14వ ఓవర్?లో కాంఫర్ మళ్లీ బంతి అందుకున్నాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు వికెట్లు కూల్చి వారియన్స్?ను 88 పరుగులకే ఆలౌట్ చేశాడు.అలా ఒక్క పరుగు తేడాలో వారియర్స్ జట్టు చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. కాంఫర్ దెబ్బకు నలుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. దీంతో కాంఫర్ హ్యాట్రిక్ నమోదు చేయడమే కాకుండా, వరుస 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్?గానూ రికార్డు సృష్టించాడు. ఫలితంగా మున్స్టర్ రెడ్స్ 100 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్?లో 2.3 ఓవర్లు బౌలింగ్ చేసిన కాంఫర్ 16 పరుగులిచ్చి 5 వికెట్లు నేలకూల్చాడు. వరుసగా ఐదు బంతుల్లో ఐదు వికెట్లు తీసిన తొలి పురుష క్రికెటర్?గా కాంఫర్ రికార్డ్ కొట్టాడు. అయితే గతంలో మహిళల క్రికెట్?లో జింబాబ్వేకు చెందిన ఆల్ రౌండర్ కెలిస్ న్ధ్లోవు ఈ ఫీట్ సాధించింది. ఆమె 2024లో డొమెస్టిక్? %ు%20 టోర్నమెంట్?లో ఈగల్స్ జట్టుపై 5 బంతుల్లో 5 వికెట్లు తీసింది. కాగా, కాంఫర్ గతంలో 2021 టీ20 ప్రపంచ కప్ సందర్భంగా నెదర్లాండ్స్‌పై నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు పడగొట్టాడు.

......

# ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు

## ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్న బుమ్రా

## ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్

లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్?లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు.ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో బుమ్రా 4 వికెట్లు తీయగా, సిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన కొద్ది సేపటికే బెన్ స్టోక్స్ (44) ఔటయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఇక వ్యక్తిగత స్కోర్? 99తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన రూట్ మరో 5 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్?లో 37వ టెస్టు సెంచరీ నమోదు చేశాడు. సెంచరీ తర్వాత కాసేపటికే రూట్?ను కూడా బుమ్రానే పెవిలియన్ చేర్చాడు.రూట్ ఔటైన తర్వాతి బంతికే ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్?ను సైతం బుమ్రా బుట్టలో వేసుకున్నాడు. దీంతో 271 పరుగులకు ఇంగ్లాండ్ 7 వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత స్మిత్-కార్స్ మంచి పార్ట్?నర్?షిప్ చేయడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్? మళ్లీ నిలబడింది. దీంతో 353-7తో మంచి స్థితిలోనే ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్?కు వెళ్లింది.లంచ్ తర్వాతి ఓవర్లోనే స్మిత్?ను సిరాజ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే జోఫ్రా ఆర్చర్?ను బుమ్రా అద్భుత బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చిలర్లో బషీర్?తో కలిసి కార్స్ కాసేపు పోరాడాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. కాసేపటికి కార్స్?ను సిరాజ్ ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్?ను ముగించాడు. దీంతో పేస్?కు అనుకూలమైన ఈ పిచ్?పై 9 వికెట్లు ఫాస్ట్ బౌలర్లే పడగొట్టారు. ఒక వికెట్ స్పిన్నర్ (జడేజా)కు దక్కింది.తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్?ను పెవిలియన్?కు పంపి టీమ్ఇండియాను గేమ్?లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చన్?ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.

.......

# వైభవ్ టీమిండియాలో అరంగేట్రం చేయడం కష్టమే..

భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే.వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి.2020లో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్ళను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు.గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు. దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం.కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అభ్యర్థన చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి ఉండాల్సి ఉంటుంది.

/..........

# ఆసియా కప్ 2025 రద్దు అయ్యే అవకాశం

సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు టోర్నమెంట్ రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి, శ్రీలంక క్రికెట్ కీలక అడుగు వేసి జులై 24న ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాయి. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, ఈ ఆరు దేశాల టోర్నమెంట్ ప్రారంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మిగిలి ఉన్న సమయంలో రెండు బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. సమావేశం ప్రణాళిక ప్రకారం జరుగుతుందని %ూజజ% ధృవీకరించినప్పటికీ, భారత్, శ్రీలంక లేకపోవడం ఈ టోర్నమెంట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కావచ్చు, కానీ అంతకు ముందు, జూలై 24న ఢాకాలో జరగనున్న ఏసీసీ సమావేశంలో బీసీసీ, శ్రీలంక క్రికెట్ పాల్గొనకపోవడం వల్ల టోర్నమెంట్ జరగడంపై ప్రశ్నలు తలెత్తాయి. ఏసీసీ సమావేశం ఢాకాలో జరగడంపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు.భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనను నిరవధికంగా వాయిదా వేయాలని బీసీసీఐ ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని ఒప్పించింది. ఈ పర్యటన ఆగస్టులో జరగాల్సి ఉంది. కానీ ఏసీసీ ఢాకాలో తన సమావేశాన్ని నిర్వహించింది, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితి బాగా లేనందున బీసీసీఐ సంతోషంగా లేదు. ఆసియా కప్ నిర్వహణపై బీసీసీఐ మౌనం వహించడం స్పాన్సర్లను, ప్రసారకర్తలను గందరగోళానికి గురి చేసిందని నివేదికలు చెబుతున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హైబ్రిడ్ మోడల్‌పై అంగీకరించిందని, దీని కింద పాకిస్తాన్ వేరే దేశంలో ఏదైనా అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్‌తో మ్యాచ్‌లు ఆడుతుందని నివేదిక పేర్కొంది. భారతదేశం ఇప్పటికీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాలని యోచిస్తోందా అని తెలుసుకోవడానికి ఏసీసీ అధికారికంగా బీసీసీఐని విచారించింది.సభ్య దేశాలన్నీ తమ ఏర్పాట్లను ఖరారు చేసుకోవడానికి 15 రోజుల సమయం ఇచ్చామని ఏసీసీ అధికారి ఒకరు తెలిపారు. ఏదైనా సభ్య దేశం స్వయంగా హాజరు కాకూడదనుకుంటే, వారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చు. కానీ సమావేశం ఢాకాలో మాత్రమే జరుగుతుంది. అయితే, భారత్, శ్రీలంక దీనిపై ఆసక్తి చూపలేదు. యాదృచ్ఛికంగా బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ ఆగస్టులో పరిమిత ఓవర్ల సిరీస్‌ను నిర్వహించాలని యోచిస్తున్నాయి. %జ%బీసీసీఐకి మూడు-నాలుగు బోర్డుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని ఆ అధికారి తెలిపారు. మేం దానిని పరిశీలిస్తున్నాం. భారత జట్టు రెండు-మూడు నెలలు ఖాళీగా కూర్చోవాలని బోర్డు కోరుకోదు. ఆసియా కప్ ఆతిథ్య హక్కులను నిలుపుకోవాలని బీసీసీఐ భావిస్తున్నప్పటికీ, టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌కు సన్నాహాలను ఖరారు చేసే ముందు ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉంది. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్లకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగవచ్చు.



./..............

# హెచ్‌సీఏ అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ

ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ

హెచ్‌సీఏ వివాదం కీలక మలుపు తిరిగింది. అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ అయింది. ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. ఇప్పటికే ఈడీ దగ్గర హెచ్‌సీఏకు చెందిన రెండు కేసులు ఉన్నాయి. జగన్ మోహన్ రావు వ్యవహారంతోపాటు బీసీసీఐ నిధుల దుర్వినియోగంపై ఈడీ విచారణ చేపట్టింది. కోట్ల రూపాయల నిధుల గల్లంతు, కాంట్రాక్ట్ ఇచ్చిన వ్యవహారంపై విచారణ ఈడీ చేపట్టనుంది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాల్లో అరెస్టైన అధ్యక్షుడు జగన్మోహన్ రావు సహా ఐదుగురికి 12 రోజుల పాటు రిమాండ్ విధించింది మల్కాజ్‌గిరి కోర్టు. పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. 2024 మే కంటే ముందు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఘటనలకు సంబంధించి తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి జూన్ 9న ఫిర్యాదు చేశారు. %ఎజూ% ఎన్నికల్లో నిలబడటానికి జగన్మోహన్ రావు అక్రమ ప్రవేశం పొందాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీ చేయడమే కాకుండా అధ్యక్షుడిగా గెలవడానికి నకిలీ పత్రాలు, తప్పుడు అటెస్టెడ్ సంతకాలు ఉపయోగించాడు జగన్మోహన్‌రావు. %ఎజూ%లో నిధుల దుర్వినియోగం జరిగినట్లు %జ×ణ% గుర్తించింది. %ా=ఎ%తో వివాదం తర్వాత ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ విచారణ రిపోర్టును సీఐడికి అందజేశారు అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి. జగన్మోహన్ రావుపై 465, 468, 471, 403, 409, 420 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదైంది.మాండ్ రిపోర్ట్‌లో మరిన్ని కీలక విషయాలు ఉన్నాయి. జగన్మోహన్‌రావు గౌలిపురా క్రికెట్ క్లబ్ పేరును శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుగా మార్చారని ఆరోపణలున్నాయి. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్స్ సంతకాలతో క్లబ్ యజమాని సంతకాలు సరిపోలడం లేదు. సంతకాల ఫోర్జరీపై బలమైన ఆధారాలు సీఐడీకి లభించాయి. %ఎజూ%లో నెలకొన్న అక్రమాలు, తప్పుడు పద్దతులు నిధుల దుర్వినియోగాన్ని వెలుగులోకి తెచ్చిన సీఐడీ%ొ% నిధులను దుర్వినియోగం చేసినట్టు గుర్తించింది. ఈ కేసులో ఏ1గా జగన్మోహన్‌రావు, ఏ3గా శ్రీనివాసరావు, ఏ4గా సునీల్, ఏ5గా రాజేందర్, ఏ6గా జి.కవిత ఉన్నారు. శ్రీ చక్రక్లబ్‌కు గౌలిపుర క్రికెట్ క్లబ్ అని కూడా పేరు ఉంది. గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యవహారంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గురువారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో %జ×ణ% అధికారులు కేసు నమోదు చేశారు. ఫోర్జరీ చేసిన గౌలిపుర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్ల ద్వారానే జగన్మోహన్ రావు అడుగుపెట్టారు. అప్పట్లోనే జగన్మోహన్ రావు పోటీ చేయడాన్ని మిగతా సభ్యులు వ్యతిరేకించినప్పటికీ అధ్యక్షుడు కాకుండా ఆపలేకపోయారు.

...............

# అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనత..

## చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్- సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా (5/74) ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రాకు డబ్ల్యూటీసీలో ఇది 12వ ఐదు వికెట్ల ఘనత. ఈ క్రమంలో అతను రవిచంద్రన్ అశ్విన్ రికార్డ్‌ను అధిగమించాడు. రవిచంద్రన్ అశ్విన్ 11 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్‌ను అత్యధికసార్లు ఔట్ చేసిన బౌలర్‌గా కూడా బుమ్రా రికార్డ్ సాధించాడు. ఈ క్రమంలో ప్యాట్ కమిన్స్ రికార్డ్‌ను బుమ్రా అధిగమించాడు. లార్డ్స్ టెస్ట్‌లో సెంచరీతో చెలరేగిన జోరూట్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని ఔట్ చేయడం బుమ్రాకు 11వ సారి కాగా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 15వ సారి. వన్డేల్లో మూడు సార్లు ఔట్ చేసిన బుమ్రా.. టీ20ల్లో ఒకసారి పెవిలియన్ చేర్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో జోరూట్‌ను ప్యాట్ కమిన్స్ 14సార్లు ఔట్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని 11 సార్లు పెవిలియన్ చేర్చిన కమిన్స్.. వన్డేల్లో మరో మూడు సార్లు ఔట్ చేశాడు. ఈ జాబితాలో జోష్ హజెల్ వుడ్(13), రవీంద్ర జడేజా(13), ట్రెంట్ బౌల్ట్(12) తర్వాతి స్థానాల్లో నిలిచారు.ఓవర్‌నైట్ స్కోర్ 251/4తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకే ఆలౌటైంది. జోరూట్(199 బంతుల్లో 10 ఫోర్లతో 104) సెంచరీతో రాణించగా.. జెమీ స్మిత్(56 బంతుల్లో 6 ఫోర్లతో 51), బ్రైడన్ కార్స్(83 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీలతో రాణించారు. బెన్ స్టోక్స్(44), ఒలీ పోప్(44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(5/74) ఐదు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/85), నితీష్ కుమార్ రెడ్డి(2/62) రెండేసి వికెట్లు పడగొట్టారు.రవీంద్ర జడేజా ఓ వికెట్ తీసాడు. ఒక్క పరుగు వ్యక్తిగత స్కోర్ వద్ద జెమీ స్మిత్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ రాహుల్ నేలపాలు చేయడం టీమిండియా కొంపముంచింది. ఈ అవకాశంతో చెలరేగిన అతను 8వ వికెట్‌కు బ్రైడన్ కార్స్‌తో కలిసి 84 పరుగులు జోడించాడు. జెమీ స్మిత్ క్యాచ్ పట్టి ఉంటే ఇంగ్లండ్ 300 పరుగులకే ఆలౌటయ్యేది. బుమ్రా అందించిన ఆరంభాన్ని చెత్త ఫీల్డింగ్‌తో భారత ఆటగాళ్లు నాశనం చేసుకున్నారు.

.......

# ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఫీల్డింగ్ వైఫల్యం

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఫీల్డింగ్ వైఫల్యం కొనసాగుతోంది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ భారత ఆటగాళ్లు కీలకమైన క్యాచ్‌లను నేలపాలు చేశారు. రెండో రోజు ఆట తొలి సెషన్‌లోపే భారత ఆటగాళ్లు నాలుగు క్యాచ్‌లు వదిలేయడం గమనార్హం. ముఖ్యంగా రెండు రోజు ఆట ప్రారంభంలో టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ వదిలేసిన క్యాచ్ జట్టుకు తీవ్ర నష్టం చేసింది. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఇంగ్లండ్ డేంజరస్ బ్యాటర్ జెమీ స్మిత్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను స్లిప్‌లో కేఎల్ రాహుల్ అందుకోలేకపోయాడు. మహమ్మద్ సిరాజ్ వేసిన 87 ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ క్యాచ్‌ను రాహుల్ పట్టి ఉంటే జెమీ స్మిత్ ఒక్క పరుగుకే వెనుదిరిగేవాడు. కానీ ఈ అవకాశంతో అతను క్రీజులో పాతుకుపోయాడు. ఈ ఓవర్‌కు ముందే బుమ్రా.. బెన్ స్టోక్స్(44) క్లీన్ బౌల్డ్ చేశాడు. రాహుల్ క్యాచ్ వదిలిన తర్వాతి ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు తీసాడు. జెమీ స్మిత్ కూడా ఔటై ఉంటే ఇంగ్లండ్ తొలి సెషన్‌లోనే ఔటయ్యేది. కానీ రాహుల్ ఇచ్చిన లైఫ్‌తో స్మిత్ చెలరేగాడు. దూకుడుగా ఆడి 102 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. బ్రైడన్ కార్స్‌తో కలిసి 8వ వికెట్‌కు అజేయంగా 82 పరుగులు జోడించాడు. దాంతో ఇంగ్లండ్ 353/7 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. తొలి రోజు ఆటలో భారత ఆటగాళ్లు మూడు క్యాచ్‌లు నేలపాలు చేశారు. బుమ్రా బౌలింగ్‌లో బెన్ డకెట్ ఇచ్చిన కష్టతరమైన క్యాచ్‌ను పంత్ అందుకోలేకపోయాడు. నితీష్ బౌలింగ్‌లో ఒలీ పోప్ క్యాచ్‌ను గిల్ చేజార్చాడు. సిరాజ్ బౌలింగ్‌లో ఒలీ పోప్ ఇచ్చిన మరో క్యాచ్‌ను రాహుల్ అందుకోలేకపోయాడు. ఈ ఫీల్డింగ్ వైఫల్యం టీమిండియాకు తీరని నష్టం చేసింది.

.....

# భారత వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్!

## జాతీయ మీడియాలో వార్తలు

భారత వన్డే జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారంటూ జాతీయ మీడియాలో వార్తలు వస్తుండడం భారత క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. శ్రీలంక జట్టుతో జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ వహిస్తాడని వార్తలు వస్తున్నాయి. అలాగే గిల్ కు టీ20 వైస్ కెప్టెన్సీని కూడా అప్పగిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై ప్రస్తుత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మతో బీసీసీఐ చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ ఫామ్ కోల్పోవడంతో అతని టెస్ట్ కెరీర్ ముగియడం అనివార్యమని అంతా భావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ప్రదర్శన తర్వాత ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టెస్టుల నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్‌గా రోహిత్ భారత్‌కు అనేక గొప్ప విజయాలను అందించినప్పటికీ బ్యాటర్‌గా టెస్టుల్లో అంత గొప్పగా రాణించలేకపోయాడు. 2027 ప్రపంచ కప్ ను దృష్టిలో ఉంచుకొని రోహిత్, కోహ్లీ వన్డేలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. వన్డేలలో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నందున కెప్టెన్‌గా కొనసాగుతాడని అందరూ ఊహించారు. అయితే ఒక ప్రముఖ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికపై చేసిన పోస్ట్ ప్రకారం.. టీమిండియా తదుపరి వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. టెస్టుల్లో టీమిండియా పగ్గాలు చేపట్టిన గిల్.. రోహిత్ నుంచి వన్డే సారథ్య బాధ్యతలను కూడా తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ పోస్ట్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అయింది. దీనిపై ప్రస్తుతం నెట్టింట జోరుగా చర్చ జరుగుతోంది. దీనికి చాలా మంది మద్దతు తెలపగా.. మరికొందరు ఆశ్చర్యపోయారు.ఈ లోపు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగే వన్డే సిరీస్‌కు తిరిగి రావాల్సి ఉంది. కానీ బీసీసీఐ, బీసీబీ పరస్పర నిర్ణయంతో ఈ సిరీస్‌ను వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ఈ సీనియర్ ఆటగాళ్లు నవంబర్‌లో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు తిరిగి వన్డేలలో ఆడనున్నారు. ప్రపంచ కప్‌కు ముందు భారత్ కొన్ని వన్డేలు మాత్రమే ఆడనుంది. కాబట్టి ఈ స్టార్ ఆటగాళ్లు ఫిట్‌గా, ఫామ్‌లో ఉండటం వారికి పెద్ద సవాలుగా మారనుంది.

......

# దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే**

**మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదు**

**గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు**

గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూడడంతో బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు ఎక్కువ సమయం కుటుంబానికి కాకుండా ఆటకే కేటాయించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు ముందు గంభీర్ తన తల్లికి అనారోగ్యం దృష్ట్యా స్వదేశానికి వచ్చి వెంటనే ఇంగ్లాండ్ చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా ప్రధాన కోచ్ బీసీసీఐ నిబంధనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛతేశ్వర్ పుజారాతో జరిగిన ఇంటర్వ్యూలో కీలక అభిప్రాయాలను పంచుకున్నాడు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా.. దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదని.. దేశం కోసం ఆడేందుకు వచ్చామని అన్నారు. ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా తక్కువ మందితో ఆడాల్సి ఉంటుందని.. వారితో పని చేసి దేశం గర్వపడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. కుటుంబానికి సమయం కేటాయించాలి.. కానీ దేశం కోసం ఆడేందుకు వచ్చినప్పుడు దృష్టి అంతా ఇక్కడే ఉండాలన్నారు. తన వరకు ఈ లక్ష్యమే ఎక్కువ అని గంభీర్ చెప్పుకొచ్చాడు. మనకు ప్రతిరోజు పోరాటమేనని.. దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఇది తప్పదన్నాడు. మన విజయాలలో కుటుంబాల పాత్ర కూడా ఎక్కువగా ఉంటుందన్నాడు. ఆటగాళ్ల దృష్టంతా పూర్తిగా ఆటపైనే ఉండాలని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డారు.గతంలో ఈ బీసీసీఐ నిబంధనపై స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ విభిన్నంగా స్పందించాడు. కాస్త అసహనం కూడా వ్యక్తం చేశాడు. దీని వల్లే కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయి ఉంటాడని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. సురేష్ రైనా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, విదేశీ పర్యటనలకు కుటుంబ సభ్యులను అనుమతించకూడదని భారత జట్టు యాజమాన్యం విధించిన నిషేధమే కోహ్లీ, రోహిత్ టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అవ్వడానికి కారణమని పేర్కొన్నాడు. ఇది మళ్లీ వివాదానికి దారితీసింది. ప్రస్తుతం బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఉండి ఉంటే మరిన్ని రికార్డులు సృష్టించేవారని చాలా మంది విమర్శిస్తున్నారు.

.......



TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

# సినీ వినోదం

## తమన్ స్టూడియోలో ప్రభాస్ సందడి

### రాజాసాబ్సాంగ్స్ కంపోజింగ్‌పై ఆసక్తి

రెబల్ స్టార్ ప్రభాస్, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ తమన్ మ్యూజిక్ సిట్టింగ్స్ లో దిగిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్ అందించిన సాంగ్స్ ప్రభాస్ కు నచ్చలేదని అందుకే స్వయంగా డార్లింగ్ దిగాడని కెమెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. వాస్తవానికి రాజాసాబ్ సినిమాకు తమన్ ఎప్పుడో సాంగ్స్ కంపోజ్ చేసి ఇచ్చేసాడు. అందులో కొన్ని సాంగ్స్ ను షూట్ కూడా చేసారు. ఆ తర్వాత స్క్రిప్ట్ లో వచ్చిన కొన్ని మార్పుల కారణంగా ముందు కంపోజ్ చేసిన సాంగ్స్ అన్నిటిని పక్కన పెట్టేసారు. ఇప్పుడు మరలా తమన్ తో సాంగ్స్ ను కంపోజ్ చేపిస్తున్నారు. తమన్ అందుకోసం వర్క్ స్టార్ట్ చేసాడు. ఈ నేపథ్యంలోనే తమన్ స్టూడియోకు ప్రభాస్ వెళ్లి సరదాగా కాసేపు ఉండి వచ్చాడు. అంతే తప్ప వర్క్ నచ్చక కాదు. తమన్ సాంగ్స్ ఫినిష్ చేసాక సాంగ్స్ షూట్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. తమన్ వర్క్ పట్ల మారుతీ చాలా అండ్ టీ-మ్ హ్యాపీ గా ఉన్నారు. జెట్ స్పీడ్ లో జరుగుతున్న రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్ 5న థియేటర్స్ లో అడుగుపెట్టనున్నాడు.

------------------

## పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

### నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి

తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి [illegible] సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది. మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు [illegible] రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం అని శ్రుతి వివరించారు.

------

## రేణూదేశాయ్ సర్జరీ నెట్టింట ఆసక్తి

2009లో పవన్ కల్యాణ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న రేణు దేశాయ్, అకీరా నందన్, ఆద్య అనే ఇద్దరు పిల్లలకు తల్లయ్యారు. 2012లో వీరి వివాహ బంధానికి బీటలు వారాయి.. విడాకుల అనంతరం రేణు సినిమాలకు కూడా దూరమయ్యారు. అప్పటినుంచి తల్లిగా తన పాత్రను పోషిస్తూ పిల్లలకే ప్రత్యేక సమయం కేటాయించారు. అయితే రేణూ దేశాయ్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రేణూ దేశాయ్ తాజాగా తన ఇన్‌స్టా స్టోరీలో కూతురు ఆద్యతో దిగిన పిక్ షేర్ చేస్తూ.. సర్జరీ తర్వాత నా ముద్దుల కూతురితో కలిసి డిన్నర్ డేట్‌కి బయటకు వెళ్లాను అంటూ క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ తర్వాత రేణూ దేశాయ్‌కి సర్జరీ జరగడమేంటి, ఆమెకు ఏమైందని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇక రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వరరావు' సినిమాలో నటించారు. హేమలత లవణం పాత్రలో కనిపించినా.. ఆ సినిమా ఫెయిల్ కావడంతో ఆమె మళ్లీ సినిమాలపై ఆసక్తి చూపడం లేదు. రేణు దేశాయ్ ఇప్పుడు జంతు హక్కుల కోసం పోరాడుతున్న ప్రముఖ సామాజిక కార్యకర్తగా మారారు. మూగజీవాల సంక్షేమానికి సొంతగా ఎన్జీవో కూడా ప్రారంభించారు. ఈ సంస్థకు ఉపాసన కొణిదెల అంబులెన్స్ సదుపాయం అందించడం విశేషం. ఇక ఇదిలా ఉంటే రేణ ఇటీవల రెండో పెళ్లిపై ఓపెన్ అయింది. అకీరా, ఆద్యే నన్ను పెళ్లి చేసుకోమని ప్రోత్సహిస్తున్నారు. నువ్వు ఎవరితో హ్యాపీగా ఉంటావో వాళ్లని పెళ్లి చేసుకో అంటున్నారు. మరో రెండేళ్లో నా పిల్లలకి పూర్తి అవగాహన వస్తుంది. అప్పుడు తప్పకుండా ఓ వ్యక్తిని పెళ్లి చేసుకుంటానని పేర్కొంది రేణూ.





------------------

## సాయిపల్లవి సీతకి సరిపోదంటూ విమర్శలు

ఇండియన్ సినిమా హిస్టరీలో భారీ బడ్జెట్ తో రాబోతోంది రామాయణ మూవీ. రణ్ బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయిపల్లవి సీతగా కనిపిస్తున్నారు. నితేష్ తివారీ డైరెక్షన్ లో వస్తోంది. దాదాపు రూ.900 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ సాయిపల్లవిని పనిగట్టుకుని కొందరు నార్త్ యూట్యూబ్ ఛానెళ్లు, కొందరు బాలీవుడ్ మీడియా వాళ్లు ట్రోల్స్ చేస్తున్నారు. సాయిపల్లవి సీత పాత్రకు సరిపోదంటూ తెగ పోస్టులు పెడుతున్నారు. కాజల్ రావణుడి భార్యగా, రకుల్ శూర్పనకగా నటిస్తున్నారంటూ ఒక ప్రచారం అయితే

నడుస్తోంది. దీంతో కాజల్ లాంటి అందమైన భార్య ఉండగా రావణుడు అందంగా లేని సాయిపల్లవి కోసం పరితపించడం ఏంటని వెకిలి పోస్టులు పెట్టేస్తున్నారు. పైగా గో వధ చేసే వారిపై గతంలో సాయిపల్లవి సానుభూతి చూపించింది కాబట్టి ఆమెను సీత పాత్రకు తీసుకోవడం ఏంటని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ సాయిపల్లవి సీత పాత్రకు న్యాయం చేస్తుందని ఆమె ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే సీతమ్మ పాత్రలో చేయాలంటే అద్భుతమైన నటన వచ్చి ఉండాలని.. అది సాయిపల్లవికే ఉందంటున్నారు. పైగా ఇతర హీరోయిన్లలాగా సాయిపల్లవి ఎలాంటి ఎక్స్ పోజింగ్, బోల్డ్ పాత్రలు చేయలేదని.. కాజల్, రకుల్ అలాంటి పాత్రలు చేశారని చెబుతున్నారు. సీతమ్మ పాత్రలో చేయడానికి ఉండాల్సిన అన్ని అర్హతలు సాయిపల్లవికి ఉన్నాయంటున్నారు. అందం ముఖ్యం కాదని.. అభినయమే ముఖ్యం అంటూ ఆమెకు మద్దతు ఇస్తూ నార్త్ మీడియాను ఏకి పారేస్తున్నారు.

------------------

## రామాయణలో నుమంతుడిగా సన్నీ డియోల్

### తొలి భాగంలో కేవలం 15 నిముషాలు మాత్రమే

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారి రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. ఇటీవల ఇందులోని పాత్రలను పరిచయం చేస్తూ వీడియోను విడుదల చేయగా దానికి మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో హనుమంతుడి పాత్రలో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ కనిపించనున్నట్లు- టీమ్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రెండు పార్టులుగా రానున్న ఈ సినిమా మొదటిభాగంలో ఆయన పాత్ర నిడివి చాలా తక్కువగా ఉండనున్నట్లు- సమాచారం. 15 నిమిషాలు మాత్రమే కనిపిస్తారట. రెండో భాగంలో ఆయన పాత్రే కీలకం కానున్నట్లు తెలుస్తోంది. పార్ట్ 2లో ఎక్కువసేపు కనిపించనున్నారట. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ ఈ వార్త మాత్రం సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు- తెలుస్తోంది. జటాయువు పాత్రకు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్లు- సమాచారం. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమా మొదటిభాగం వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకురానుంది. రెండో భాగం 2027లో విడుదల కానుంది.

------

## 18నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి కుబేర

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా జులై 18 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గత కొన్ని రోజులుగా దీని ఓటీటీ- విడుదలపై ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ.. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అమెజాన్ ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్బ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటుంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్ట్‌ను వినియోగించుకోవాలనుకుంటాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్‌లో.. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జు)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. ఈ పని పూర్తి కాగానే ఆ నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏం చేశాడన్నది మిగిలిన కథ. శేఖర్ కమ్ముల మూవీ కావడంతో ఆసక్తి పెరిగింది. అయితేఅనుకున్నంతగా ఇది సక్సెస్ సాధించలేదన్నది వేరు విషయం.

------------

## సర్దార్ 2 25న విడుదల

2012లో ప్రేక్షకుల ముందుకు వచ్చి నవ్వులు పంచిన సినిమా 'సన్ ఆఫ్ సర్దార్'కి కొనసాగింపుగా తెరకెక్కిన చిత్రం 'సన్ ఆఫ్ సర్దార్ 2'. అజయ్ దేవగణ్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా టీమ్ దీని ట్రైలర్‌ను విడుదల చేసింది. పంజాబీ అమ్మాయిగా సర్దార్‌తో కలిసి నవ్వులు పంచుతోంది మృణాల్. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307,